

# మానవుడు—మృత్యువు

ఒక ఊరిలో ఓ పేదవాడు వుండెడివాడు. అతను ప్రతిరోజు అడవికెళ్ళి కట్టెలు కొట్టి తెచ్చి అమ్ముకుని భార్యని, పిల్లల్ని పోషించుకునే వాడు. కట్టెలు అమ్మితేనే వారికి ఆరోజు తిండి దొరికెడిది. ఒకనాడు ఉదయమే అతను కట్టెల కొరకు బయలుదేరుతుంటే అతని భార్య— "ఏమండీ! రేపు ఉగాది పండగ. పిల్లలకు బట్టలు కొనలేకపోయినా, కనీసం ఏదైనా పిండి వంట చేసి పెట్టాలి. ఈ రోజు కొంచెం ఎక్కువ కట్టెలు అమ్మి తీసుకురండి. పిల్లలు మీ కోసం ఎదురు చూస్తుంటారు" అని దీనంగా వేడుకున్నది. ఆమె మాటలు అతనికి కన్నీళ్ళు తెప్పించాయి. అదే ఆలోచనతో పిల్లల మీద ప్రేమతో చాలా కట్టెలు కొట్టాడు. దారిన పోయే వారి సహాయంతో కొట్టిన కట్టెలన్నీ తలపైకెకించుకున్నాడు.

కొంత దూరం నడిచేటప్పటికి కట్టెల బరువు ఎక్కువై మోపు జారి క్రిందపడింది. అప్పటికే అతను బాగా అలసిపోయి వున్నాడు. భరించలేని తలనొప్పిగా వుంది ఒక ప్రక్క భార్య దీనంగా చెప్పిన మాటలు గుర్తుకొస్తున్నాయి. ఏమీ చేయలేక విసుగు, కోపంతో "ఓ మృత్యువా! నీవు నాలాంటి వారిని ఎందుకు తీసుకొని పోవు? నేను నీకు జ్ఞాపకం రాలేదా?" అని బిగ్గరగా అరిచాడు. అటువంటి అవస్థపడటం కంటే చావడం మేలని ఆ క్షణంలో అనిపించింది అనేక విధాలుగా మృత్యువును స్మరించాడు. కన్నీళ్ళతో వేడుకున్నాడు.

తక్షణమే మృత్యుదేవత ప్రత్యక్షమైనది. "మానవుడా! నేను మృత్యు దేవతను. నన్నెందుకు పిలిచావు? అయితే నాతో రా" అన్నది. అతను బాధ, చిరాకు తట్టుకోలేక మృత్యువును కోరాను కానీ, నిజంగా చావాలని లేదు. కోరడం మాత్రం కోరాడు. కానీ యిప్పుడేం చేయాలో అతనికి అర్థం కావడం లేదు. భార్య, పిల్లలు గుర్తుకొచ్చారు. అతను చనిపోతే వాళ్ళు దిక్కులేని వాళ్ళవుతారని ఓ క్షణం ఆలోచించాడు.

"అమ్మా మృత్యు దేవతా! నేను నిన్ను పిలిచిన మాట వాస్తవమే! నాకీ అడవిలో ఈ కట్టె మోపు ఎత్తేవారు లేరు. నిన్ను పిలిచింది ఈ కట్టెల మోపు నా తల మీద పెట్టటానికి మాత్రమే. దయచేసి ఈ కట్టెల మోపు నా తలమీద పెట్టి మీ దారిన మీరు పొండి" అని మాట మార్చి అన్నాడు. అతనికి సహాయం చేసి మృత్యు దేవత నవ్వుతూ అంతర్ధానమయ్యింది.

మృత్యువంటే మానవునికి యిష్టం వుండదు. దానిని తప్పించుకోవటానికి అనేక విధాలుగా ప్రయత్నిస్తాడు. మృత్యువు తప్పదని తెలుసు. దీనికి కారణం అజ్ఞానమే. మరొక విషయము కూడా తెలుసుకుంటే మృత్యువు అంటే భయపడనక్కరలేదు. మానవుడు అమృత పుత్రుడు. అతనికి నాశనము అనేది లేదు. నాశనము దేహమునకే కానీ, దేహికి కాదు.

—మహర్షి

## బర్త్ డే గ్రీటింగ్స్



పేరు: పి. వెంకట శివప్రసాద్, పుట్టినతేదీ: 8–7–91, తల్లిదండ్రులు: పి.వి. రమణ, నాగరత్నం, చిరునామా: 14–193, కమలా నగర్, అనంతపురం



పేరు: బేబీసారిక(పింకీ)
తల్లి తండ్రులు: ఎస్.రాములు(సర్పంచ్) పరశ,
పుట్టినరోజు: 11.4.91
చిరునామా: మరికల్, మహబూబ్‌నగర్ జిల్లా



పేర్లు: తులసీరావ్, మీరాబాయి, తల్లితండ్రులు: ఎం. రామాంజనేయులు, గిరిజ, పుట్టినతేదీ: 28–5–90, చిరునామా: 2–13, మెతర్ మసీద్ రోడ్, హొసపేట, ఆదోని.